# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-4 4, డిసెంబరు, 2014

రాజకీయాలు వేరు, మిత్రుత్వం వేరు అని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు మరో సారి నిరూపించారు. మెదక్ జిల్లాకు చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు, మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డి గురువారం సచివాలయానికి వచ్చారు. నీరసంగా కనిపించిన చెరుకు ముత్యంరెడ్డిని ముఖ్యమంత్రి గమనించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు ముత్యంరెడ్డి వెల్లడించారు. దీంతో ముఖ్యమంత్రి చలించారు. అమెరికాకు వెళ్లి మంచి వైద్యం చేయించుకోవాలని సూచించారు. తనకు అంత ఆర్థిక స్థోమత లేదని ముత్యం రెడ్డి అన్నారు. దీంతో సిఎం మరింతగా వేదన చెందారు. డబ్బు విషయం నాకు వదిలిపెట్టు ముందు మీ ఆరోగ్యం కాపాడుకోండి అని ముఖ్యమంత్రి చెప్పారు. వెంటనే సిఎంఓ అధికారులను పిలిపించారు. ప్రపంచంలోనే మెరుగైన వైద్యం అందే అమెరికాలోని స్లోన్ కెట్టరింగ్ ఆసుపత్రికి ముత్యం రెడ్డి పంపాలని ఆదేశించారు. అమెరికా వెళ్లి వైద్యం చేయించుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పాస్‌పోర్టు, వీసాలతో పాటు అక్కడ వైద్యుల అపాయింట్‌మెంట్ తదితర వ్యవహారాలను కూడా ముఖ్యమంత్రి కార్యాలయం నుండే పర్యవేక్షించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి కేసిఆర్ స్పందన చూసిన తరువాత చెరుకు ముత్యంరెడ్డి చమర్చిన కళ్లతో కృతజ్ఞతలు తెలిపారు.

---

సిపిఆర్ఓ టు సిఎం